విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



13న పోలింగ్‌కు సిద్ధం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఆదివారం తనిఖీ చేసి ఈనెల 13వతేదీన పోలింగ్ కు సిద్ధం చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో పోలింగ్ ఏర్పాట్లు, నవరత్నాలు- పేద లందరికీ ఇళ్లు, వేసవి వడగాలులు తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాల్లో వెలుతురు, నీడ, మరుగు దొడ్లు, మంచినీరు, తదితర వసతులు అన్ని అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా లోని 169 పోలింగ్ కేంద్రాలను సెక్టోరల్ అధికారులు ఆదివారం తనిఖీ చేసి అన్ని సదుపాయాలు ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్ కు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 6 వ తేదీన సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలించేందుకు అవసరమైన మేరకు బస్సులను ప్రజా రవాణా శాఖ సమకూర్చాలన్నారు.పోలింగ్ సిబ్బందికి కావలసిన భోజనం, మంచినీరు తదితర సౌకర్యాలను పోలింగ్ పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయా లన్నారు. అవసరమైన సామాగ్రి, బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వడగాలులు వీచే అవకాశం ఉన్నందున వడదెబ్బ తగలకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాల లు ఆసుపత్రులలో మంచినీరు ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో కూలీల కోసం మంచినీరు, నీడ పట్టలను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 22వ తేదీ ఉగాది నాటికి నిర్ణీత లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణ కార్యక్రమంపై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పూర్తి చేయాలన్నారు.ఈ టెలీ కాన్ఫరెన్స్లోసంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ పలువురు ఎన్నికల అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషన ర్లు, పాల్గొన్నారు.

జగనన్న కాలనీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గృహాలను ఉగాది నాటికి లబ్ధి దారులకు అందజేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. శనివారం "హౌసింగ్ డే" ను పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోని జగనన్న కాలనీ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షిం చాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శు లు లే అవుట్ల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు, పచ్చదనం వంటి మౌలిక సదుపాయాలను కల్పించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగాది నాటికి లబ్ధిదారులకు గృహాలను కేటాయిం చాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, హౌసింగ్ కార్పొరేషన్ డి.ఈ దయాకర్, అధికారులు, సచివా ల య వార్డు కార్యదర్శులు పాల్గొ న్నారు.

సచివాలయ కార్యదర్శులు కార్యదర్శులు పన్నుల లక్ష్యాలను అందుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను అందుకోవాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 38/1 అక్కన్న వారి వీధి వార్డు సచి వాలయాన్ని కమిషనర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షిం చాలని, రానున్న వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలిగేలా నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్లపై ఉన్న గుంత లను పూడ్చేందుకు అవసరమైన నివేదికలను రూపొం దించాలని, రోడ్లను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న భవన నిర్మాణ సామాగ్రి తొలగింపునకు నోటీసులు అందివ్వాలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తప్పని సరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న తీర్థ విద్యార్థులు
-ఆకట్టుకునేలా నూతన ఆవిష్కరణలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సైన్స్ డే దినోత్సవంలో భాగంగా స్థానిక మనమసిద్ధి నగర్ లోని డాక్టర్ కిషోర్ రత్నం తీర్థ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివిధ రకాల నూతన ఆవిష్కరణలు పలు పరికరాలను తయారుచేసి ప్రదర్శనలో ఉంచారు. నిర్వహించిన ఈ రెండవ చిల్డ్రన్స్ కాన్ఫిరెన్స్ 2023 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కిషోర్ రత్నం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో నూతన పరిజ్ఞానాన్ని జోడించి, వివిధ రకాల ఆకృతులలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు తయారు చేసిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేలా ఉపాధ్యాయుల బోధన ఉండా లన్నారు. విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేలా ఉపా ధ్యాయుల బోధన కోరారు. ఈ ప్రదర్శనలో ఏవో తుహిన, పాఠశాల ఉపాధ్యా యులు సునీల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని కె ఎన్ ఆర్ మునిసిపల్ ఉన్నత పాఠశాల,తో పాటుగా సైదా పురం, డక్కిలి, బాలయపల్లి, జిల్లా పరిషత్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, వెంకట గిరి కేంద్ర విద్యాలయంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సతీమని పర్వతరెడ్డి ప్రవీణా ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఆయా పాఠశా లల్లో ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన భర్త పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. చంద్రశేఖర్ రెడ్డిగెలిస్తే ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరమవుతాయని తెలిపారు. పర్వతరెడ్డి ప్రవీణకు ఉపాధ్యాయుల నుంచి అపూర్వ స్పందన లభించింది.రెడ్ క్రాస్ ద్వారా చంద్రశేఖర్ రెడ్డి చేసిన సేవలకు లభించిన ఆదరణ తమకు తెలుసని ఉపాధ్యాయులు అన్నారు.చంద్రశేఖర్ రెడ్డి లాంటి సేవా భావం కలిగిన వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపించుకుంటామని తెలిపారు.

ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: ఉపాధిహామి కూలీలసంఖ్య ను ప్రతి రోజు మండలంలో ఐదువేల కు తగ్గకుండా ఉండే విధంగా చర్య లు చేపట్టాలని, సిబ్బందికి ఏపిడి శ్రీహరిరెడ్డి సూచించారు. రాపూరు మండ ల ప్రజా పరిష త్ కార్యాలయంలో శనివారం ఏపీ డి శ్రీహరి రెడ్డి ఉపాధి హా మీ సిబ్బందితో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సంఖ్యను ప్రతిరోజు మండలంలో ఐదు వేలకు తగ్గకుండా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అందుకు అవసరమైన విధంగా ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో కూడా గ్రామసభలను నిర్వహించి కూలీలలో ఉపా ధి హామీ పనులపై అవగాహనను పెంపొందించాల న్నారు. నూతన పనులకు ఏప్రిల్ లోపల ప్రతిపాద నలను పూర్తి చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రయ్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కొండబిట్రగుంట తిరునాళ్లకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలోని బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలకు వెళ్ళు భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఆది, సోమ, మంగళ వారాలలో తిరునాళ్ల స్పెషల్ బస్సులు 25 నడ పడంతో పాటు కావలి, అల్లూరు, ముంగమూరు తోటలు, కొండ బిట్రగుంటలలో సహాయకేంద్రాలు ఏర్పాటుచేసి, వాలం టీర్లను భక్తులకు అందుబాటులో ఉంచుతామని ఆయ న వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకుని కొండబిట్రగుంట తిరునాళ్ల కు సురక్షితంగా, సౌకర్యావంతంగా ప్రయాణించి శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

నేడు వైసిపి సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల వైసిపి నా యకులతో కార్యకర్తలతో ఆదివారం రాపూ రు మండలం లోని వెపినాపి సమీపం లో పొ తుకొండ పై వె లసి యున్న అంకళమ్మ ఆలయ ప్రాంగణంలో సుదీర్ఘ రాజకీయ పాపకన్నుకుటుంబ సభ్యులు సీనియర్ వైసిపి నాయకులు పాపకన్ను బాబాయి, అబ్బాయిలైన మాజీ ఎఎంసి చైర్మన్ పాపకన్ను మధురెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి అధ్వా ర్యాన నిర్వహిస్తున్న మండలకార్యకర్త లసభాసమావే శమునకు ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెం ట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గం సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల ఎంఎల్ సి మేరిగ మొ రళీధర్,పాల్గొంటున్న సభాసమా వే శంకు సిద్ధమైన సభాస్థల ప్రాంగణం శనివారం పాప కన్ను మధు రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో సుందరంగ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పాపకన్ను మధు రెడ్డి మాట్లాడుతూ మార్చి ఆది వారం ఉదయం 10 గంటలకు రాపూరు మండలం పరిధిలోనే పోతుకొండ అంకా ళమ్మ తల్లి సన్నిధి లో జరిగే వైసిపి మండలస్థాయి నాయ కుల కార్యకర్తల సభా సమావేశం నిర్వహిస్తున్నామని,రాపూరు మండలం పరిధిలోని వైస్సా ర్సీపీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు,బూత్ కమిటీ కన్వెన ర్లు,వాలంటీర్లు,గృహసా రధులు,మండల కమిటీ సభ్యు లు, గ్రామకమిటీ సభ్యులు, నా యకులు, కార్యకర్తలు ఆదివా రం సమావేశంలో పాల్గొనాలని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, మీడియా సోదరులందరు రావాలని కోరారు.

మహాత్మాగాంధీ నగర్ లో ఇక ప్రత్యర్థులకు చుక్కలే

- 29వ డివిజన్లో బలోపేతానికి పక్కా ప్రణాళిక
- వెంట నిలిచిన కేడర్ కు దిశా నిర్దేశం చేసిన కోటంరెడ్డి సోదరులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరింత బలపడేందుకు పగడ్బందీగా ప్రణాళిక రచించారు. శనివారం సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే కార్యా లయంలో 29వ డివిజన్ కు సంబంధించిన ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో తన వెంట నడుస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఒక రిద్దరు వెళ్లిపోయిన వారి స్థానంలో నూతన నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. 29వ డివిజన్ ప్రజలకు సంబంధించి ఏ అవసరం వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మరో వారంలో మహాత్మా గాంధీ నగర్ లో పెద్ద ఎత్తున ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిసు న్నామని ఇందులో స్థానికులను భాగస్వాములు చేయాలని సూచించారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉన్నమని రెట్టించిన ఉత్సాహంతో ఈ డివిజన్లో నేతలు కార్యకర్తలు పని చేయాలని కోరారు.29వ డివిజన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిస్థితులు, గెలుపు వ్యూహాలు, భవిష్యత్తు రాజకీయ పరిణామాలు తదితర అంశాలను చర్చించారు.

కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - మర్రిపాడు: గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మర్రిపాడు మండలం డీసీ పల్లి పొంగూరు, కేతిగుం ట, నందవరం, రామానా యు డుపల్లి గ్రామాలల్లో తిరిగి మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంత్ కి వేసి గెలిపించాలని టీడీపీ రాష్ట్ర అంగన్వాడీ సాధికారత అధ్యక్షురాలు ఆచంట సునీత, ఓటర్లను కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు, నాయకులు యలగాల వెంకటేశ్వర్లు, కర్రావుల శ్రీనివాసులు, శైలజా రెడ్డి,మాడుపూరు చంద్రబాబు, శాఖాపురం సురేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటిని గెలిపించాలి: వైసీపీ

విశాలాంధ్ర-లింగసముద్రం : ఏపీ రాష్ట్ర శాసన మండలి పట్టభద్రుల ఎన్ని కల ప్రచార కార్యక్రమంలో భాగంగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సీఎం వైఎస్ జగన్ గారు నిర్ణయించిన పేర్నిటి శ్యాం ప్రసాద్ రెడ్డి మద్దతుగా కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామం లో స్థానిక ప్రజా ప్రతినిధులతో వైసిపి నాయ కులు కలిసి గ్రామంలో పట్ట భద్రులు ఉన్న ఇంటింటికి తిరుగుతూ వైసిపి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి పేరుకు ఎదురుగా (1 నంబర్ వేసి) ఒకటి అనే అంకెతో తమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతి రెడ్డి, జేసీసీ కన్వీనర్ కృష్ణారెడ్డి , జెడ్పీటీసీ నళిని పద్మ ప్రసాద్ సర్పంచ్ మంద కొండయ్య ,చీమల శ్రీను, చిన్నపవని, సర్పంచ్ దమా సీతారామయ్య, వైసిపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర కలువాయి :ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు బిజెపి వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు కలువాయి మండలంలోని వేరుగొట్లపల్లి కేశనాయుడు పల్లి, తిరుమల పాడు గ్రామాలలో ప్రచార నిర్వహించారు . బిజెపి అభ్యర్థి అయిన సన్నరెడ్డి దయాకర్ రెడ్డి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండు పెంచలయ్య శివాజీ, చౌదరి ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వైసిపి తరుపున తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించు కుందామని జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు,వైసీపీ మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, సర్పంచ్ లు ఇరుపని సతీష్, దేగా వెంకటేశ్వర్లు, చెన్నె బోయిన ఓబులు కొండయ్య అన్నారు. మండలంలోని మాలకొండ, అయ్య వారిపల్లి, చుండి తదితర గ్రామంలో శనివారం చుండి సర్పంచ్ ఇరుపని సతీష్, అయ్యవారిపల్లి సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ(ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి మీఅమూల్యమైన మొదటి ప్రాధాన్యత(1)ఓటు వేసి గెలిపించాలని మండలంలోని చుండి, అయ్యవారిపల్లి, మాలకొండ గ్రామమా లలోని ఓటర్లను ఇంటింటికి తిరిగి వారిని కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రంలో సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగేలా వైయస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మంచి మనసున్న వారు,ఆపదలో ఆపద్బాంధవుడైన శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో నిర్వహించిన ఈ ప్రచారకార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు,ఇరుపని అంజయ్య, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, యాళ్ల శివకుమార్ రెడ్డి, యాళ్ల కిషోర్ రెడ్డి,అనుమోలు వెంకటస్వామి,ప్రగడ వెంకటేశ్వర్లు, ప్రగడ రవి, టెంకం కొండలరావు, ఎల్ ఐ సీ మాల్యాద్రి,కామినేని నరసింహం, ఇరుపని లక్ష్మీ నరసింహం తదితరులు పాల్గొన్నారు

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ ఆలయానికి రూ.8,82,328 ఆదాయం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవ స్థానంను దర్శించుకు నేందుకు రాష్ట్రం నలు మూలలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కలు తీర్చుకొన్నారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంనకు 8,82,328 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 7,000 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 19,520 రూ, తలనీలాలద్వారా రూ 33,575 రూ, వాహన పూజల ద్వారా 1,860రూ,ప్రత్యేక దర్శనం ద్వారా 1,55,300, స్థల పురాణం ద్వారా 1,180రూపాయలు ఆదాయం వచ్చింది. రూము అద్దెలు ద్వారా 30, 670రూ, కవర్లు ద్వారా 5,400రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా1,94, 380రూపాయలు ,అన్న ప్రసాదాల ద్వారా 3,65,293 రూపాయలు ఆదాయం వచ్చింది. ఇతర విరాళాలు 64, 150 రూపాయలు, వివాహములు 4,000రూ, మొత్తం 8,82,328 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వా హణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

జోరుగా మాలేపాటి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. అన్నగారిపాలెం పంచాయతీ ఒట్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరిని కలిశారు. అనంతరం అన్నగారిపాలెం పంచాయతీ ఒట్టూరు మోడల్ స్కూల్ నందు ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నగారిపాలెం పంచాయతీ నడింపల్లి ప్రాథమిక పాఠశాల నందు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తుమ్మలపెంట పంచాయతీ బాలికల గురుకుల విద్యాలయంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తుమ్మలపెంట పంచాయతీ కొత్త సత్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ యం.ఎల్.సి అభ్యర్థి లక్కు చిన రమణారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయనఉపాధ్యాయులను కోరారు. తూర్పు రాయలసీమ అభ్యర్థులైన వీరిద్దరిని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా అందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ముఖ్య నాయకులు చెంచంగారి శ్రీనివాసులు, వాయిల శ్రీనివాసులు, రూరల్ మండల రైతు విభాగం అధ్యక్షులు పులి సుధాకర్, మండల యువత ప్రధాన కార్యదర్శి పులి రమేష్ యాదవ్, పార్లమెంటు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు, కాటంగారి వెంకటరమణ, వాయిల కనకయ్య, ఒట్టూరు కాపు శ్రీను, పరమేశ్వరరావు, అప్పాడి నాగరాజు, పిన్ని మీరయ్య, కాటంగారి చిట్టిబాబు, యల్లంగారి వెంకట్ (ఇంద్ర) ప్రళయకావేరి శ్రీకాంత్ తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని పూర్వ వైభవం తీసుకొద్దాం
- మాజీమంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: ఒక్కఛాన్స్ అంటూ రాష్ట్రం ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి 10 లక్షల కోట్లు అప్పులు చేశాడని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లోపల్లి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిశని వారం సాయంత్రం ఇంటింటికి వెళ్లి పట్టభద్ర ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో తెలుగుదేశం నేత రామశేష్ రెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పది లక్షల కోట్లు(10.000.00) అప్పులు ఒకటి డబ్బై వేల కోట్లు(1.70.000) పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దౌర్జన్యం. తప్పుడు కేసులు. గొడవలు.రౌడీ ఇజం ఎక్కువైపోయాయని సోమిరెడ్డి విమర్శించారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం పైనే దౌర్జన్యం చేసి తమ పార్టీ కార్యకర్తలపై కేసులు బనాయించారని దుయ్య బట్టారు. భావితరాల కోసం బాగా చదువుకుని కందుకూరులో స్కూల్ నడుపుకుంటున్న శ్రీకాంత్ ని ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. చర్లోపల్లిలో 52 మంది పట్టభద్రుల ఓటర్లను

ఆయన సందర్భంగా ఇంటింటికి వెళ్లి కలుసుకున్నారు. అయన వెంట పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య. నూనె లక్ష్మయ్య. పచ్చిపాల రామిరెడ్డి (రాము), చేరెడ్డి పద్మనాభ రెడ్డి రాయపాటి కిరణ్. వెడిచర్ల వెంకట రమణారెడ్డి. శివుడు రాజా గౌడు, సాని వెంకట రమణయ్య యాళ్ల యానాది నాయుడు, సూరిశెట్టి నాగేశ్వరావు, ఉడతా మస్తానయ్య, తుమ్మల చెర్ల ఆంజనేయులు (అక్కంపేట), ప్రభాకర్ కలికి సుధీర్ రెడ్డి.బొమ్మిరెడ్డి కోటి రెడ్డి మారాంరెడ్డి రమణారెడ్డి, భక్తవత్సల రెడ్డి.రవి.మోమిడి ప్రసాద్ (గురివిందపూడి), చెర్లోపల్లి టిడిపి నాయకులు కలికి వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు అశోక్, ఎం నరసయ్య, అల్లూరు వెంకటరమణయ్య, అమర్ అల్లూరు పోలయ్య, సుధీరు, నవీన్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి మండలంలోని ఎంపీపీఎస్ కలువాయి (ఈస్ట్),(ఎస్సీ) పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎం బాలకృష్ణా రెడ్డి అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ముందుగా ఈస్ట్ పాఠశాలలో ప్రార్థన సమయానికి చేరుకొని ప్రార్థన అంశాలను పరిశీలించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రార్థనను ఉచ్చరణ దోషాలు లేకుండా చక్కగా నిర్వహించాలని తెలియజేశారు. పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు నేడు, తదితర కార్యక్రమాలను, విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించారు. ఎస్సీ పాఠశాల నందు విద్యార్థులు సామర్థ్యాలను వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించి ప్రతి పాఠశాలలోనూ పాఠశాల ఆవరణంను పరిశుభ్రంగా ఉంచుకుని విద్యార్థులకు చక్కని విద్య అందించి ఉన్నత స్థాయికి వచ్చే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ మధుసూదన్, తిరుపతమ్మ ఉపాధ్యాయులు సిఆర్పి మహేష్ పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీల గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ 30 వ డివిజన్ వైయస్సార్ నగర్ లో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు, వాసుదేవరావు, ప్రకాష్ రమేష్, షాహుల్, భాష, కరిముల్లా, రాంబాబు, సుధాకర్ పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన మైనార్టీల ఆస్తులను పరిరక్షించాలి
ముస్లిం ప్రజా సంఘాల సమాఖ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముస్లిమ్ ప్రజాసంఘాల సమైఖ్య మీడియా సమావేశం ఇన్సాఫ్ కార్యాలయం లో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబాపురంలో సర్వే నంబర్ 100 నుంచి 130 దాకా నవాజ్ ఖాన్ పేట ఉండింది. ఈ భూములు గతంలో ముస్లిం పేర్ల మీద ఉండేదని అయితే పత్రాలలో పేర్లు మార్చేశారు.గతంలో మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నెల్లూర్ రూరల్ మండలంలోని అంబాపురం లో 11 ఎకరాలు కేటాయించింది. అయితే అక్కడ భవన నిర్మాణం జరగలేదు. ఇప్పుడు ఆ భూమి నీ అధికార పార్టీకి చెందిన కొందరు ప్లాట్ లుగా విభజించి అమ్మకం చేయడం జరుగుతుందని వారు ఆరోపించారు ఈ భూమి అన్యాక్రాంతం కాకుండా అక్కడ బోర్డును ఏర్పాటు చేసి మైనారిటీ సంక్షేమానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో నవాజ్ ఖాన్ పేరిట ఉండింది. ఈ భూములు గతంలోముస్లింపేర్ల మీద ఉండేవని, ఈ భూములు ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం మైనార్టీలకు అందజేయాలని లేకుంటే నగరంలో ముస్లింలను కలుపుకొని భూములు స్వాధీనం చేసుకుంటామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,మొహమ్మద్ జియా ఉల్ హక్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులుఅజీజ్ అహమద్, మౌలానా అబ్దుల్ అజీజ్ ,ఉమర్,అల్లావుద్దీన్, షానవాజ్ , షాహుల్ ,హాఫీజ్, మౌలానా , , షఫీ, రహమాన్ పాల్గొన్నారు.

ఉమ్మడిశెట్టి శ్రీను భౌతిక కాయానికి నివాళులు

విశాలాంధ్ర -లింగసముద్రం: లింగ సముద్రం పంచాయతీ జంగంరెడ్డి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఉమ్మడిశెట్టి శ్రీను (ఢిల్లీ శ్రీను) అనా రోగ్యంతో కన్నుమూశారు. శ్రీను భౌతిక కాయనికి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబోయిన చిట్టిబాబు నివాళు లర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల రావు, నియోజ క వర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ నాయబ్ రసూల్, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయ కు లు ఆడపా రంగయ్య, చంబేటి రమేష్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, పొలిమేర నాగిరెడ్డి, నీలం బ్రహ్మారెడ్డి శ్రీనుకు నివాళులర్పించారు.

టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కంచర్ల ను గెలిపించాలి
- మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర- మనుబోలు: సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు కల్పించాలన్న తెలుగుదేశం పట్టభద్రుల ఎంఎల్ సి అభ్యర్థిగా డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి తొలి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంత్ కు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు దాడులు ఆక్రమణలు వైసిపి చేస్తుంటే నిందితులుగా మాత్రం టిడిపి నాయకులు కార్యకర్తలు చేస్తున్నారని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు 10 లక్షల కోట్లు అప్పు ఏ రాష్ట్రం చేయలేదని విమర్శించారు. వైసిపి పాలనకు ఇక్కడ నుండే చరమగీతం పాడాలని సూచించారు. ఎన్నో అరాచకాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని వీటిపై పోరాడేందుకు టిడిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమస్యలపై పోరాడేందుకు పట్టభద్రులందరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నిక వైసీపీకు గుణపాఠం చెప్పే విధంగా ఉండాలని పేర్కొన్నారు .చదువుకున్న వ్యక్తి గుణవంతుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని కోరారు. ఏపీటీఎఫ్ టీచర్స్ అభ్యర్థి ఎల్ సి రమణారెడ్డిని గెలిపించాలని కోరారు.

గ్రామాల్లో ప్రతి ఓటర్ ని టిడిపి నాయకులు కలుస్తున్నారని మేధావుల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పంతాన్ని మురళి, బొమ్మి సురేంద్ర, మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి ,పొన్నూరు రామకృష్ణయ్య, వేణు రెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి ,కలికి రమేష్ రెడ్డి ,రాయపాటి కిరణ్, సానే వెంకటరమణయ్య ,ప్రసాద్ పొన్నూరు అశోక్ ,రాము, సీతయ్య ,చల్ల గిరి, చిట్టిబాబు ,సుమన్, నరసయ్య ,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ పట్టభద్రుల, ఉపాధ్యాయ అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-అనుమసముద్రం పేట: తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ నాయకులు, వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేవాలు, సూచనల మేరకు ఎంపీపీ బి పద్మజ రెడ్డి, జెసి యస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండ లంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆశీస్సులతో తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న .పేర్నాటి. శ్యాం ప్రసాద్ రెడ్డి కి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల వైసీపీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి మద్దతుగా ఏ.ఎస్.పేట మండలం గుంపర్లపాడు, కావలి యడవల్లి గ్రామ పంచాయతీ లలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్స్, మండల ప్రజా పరిషత్ స్కూల్స్, సచివాల యాలోని సిబ్బందిని, పట్టభద్రులను కలిసి ఓట్లు వేయమని అభ్యర్థించారు. ఉన్నత విద్యావంతులు, సమాజంలోని సమస్యల పట్ల సరైన అవగాహన కలిగినవారు, పేద ప్రజలకు సేవ చేయాలనే తపన వున్నవారు వారికి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బోయళ్ళ పద్మజా రెడ్డి, ఏ.ఎస్.పేట మండల వైసీపీ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి, ఏలూరు మాల్యాద్రి నాయుడు, బోయళ్ళ చెంచు రెడ్డి, సిరిగిరి వెంకటేశ్వర్ల రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రియాజ్ అహ్మద్, గుంపర్ల పాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ వనిపెంట రంగారెడ్డి, సూకూరి శ్రీహరి, వేలమూరి హరి కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ఫలితాలే ప్రజాదరణకు నిదర్శనం కావాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాబోవు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ప్రజాదరణకు నిదర్శనం కావాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 34 వ డివిజన్ జేవీఆర్ కాలనీ నందు సాబీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. అర్ధం కాలా ఇంటికి వెళ్లి టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక దాచుకోవటం దోచుకోవటం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. నకిలీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న వైసిపి అభ్యర్థి పేరునాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి ఓటు వేస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో రాజా నాయుడు, పెంచల్ నాయుడు స్థానిక నాయకులూ ఇమ్రాన్ ఖాన్ మురళీ దేవర కొండ ప్రసాద్ ఇంతియాజ్ సుభహని ఖాన్ మహిదార్ బాబు మురళీ రెడ్డీ రమేశ్ పాల్గొన్నారు.

ఆదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతకు పెద్దపీట: సీవోవో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆదాని కృష్ణపట్నం పోర్ట్ లో భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ సంజయ్ తెలిపారు. శనివారం 52వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతా వారోత్సవాల జెండాను ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్ట్‌లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తు న్నట్లు ఆయన పేర్కొ న్నారు. "మన లక్ష్యం శూన్య హాని" అనే నినాదంతో ఈ వారోత్సవాలు నిర్వ హిస్తు న్నామన్నారు. పోర్ట్ ఉద్యోగులు, కార్మికులు, విధి నిర్వహణలో భద్రతకు ప్రాధాన్యత కలిగి ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇందుకు సంబంధించి ఉద్యోగులు, కార్మికులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. మానవ జీవితం చాలా విలువైందని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పోర్ట్ ఉద్యోగులు, కార్మికులు, భద్రత చర్యలు పాటిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. జాతీయ భద్రతా వారోత్సవాలు ఈనెల పదో తేదీ వరకు ప్రతిరోజు వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సేఫ్టీ హెడ్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ,సైఫి, వేణుగోపాల్ రెడ్డి, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, గంగా సతీష్, రమణారావు, ఓంకార్, వివిధ విభాగాల హెచ్వోడీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ సరఫరా

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఎండలు తీవ్రత దృష్ట్యా భక్తులు ఎండలకు ఇబ్బంది పడకూడదని ఉద్దేశ్యం తో క్యూలైన్‌లో ఉన్న భక్తులకు దేవస్థానం అధికారి కె.బి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మజ్జిగ సరఫరా చేశారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. బి .శ్రీనివాసరావు ను అభినందించారు.

వింత గొర్రె పిల్ల జననం
పుట్టిన కొద్ది సేపటికే మృతి

విశాలాంధ్ర-మర్రిపాడు: మండలంలోని తిక్కవరం గ్రామంలో వింత గొర్రెపిల్ల జన్మించింది. గ్రామానికి చెందిన బత్తల వెంకటేశ్వర్లు అనే గొర్రెల కాపరి మేకలను, గొర్రెలను పెంచుకుని జీవనం సాగిస్తున్నాడు. తన గొర్రెల మందలోని ఒక గొర్రె తెల్లవారు జామున ఒక తల మూడు చెవులు ఎనిమిది కాళ్ళు ఉన్న ఒక వింత గొర్రె పిల్లకు జన్మనిచ్చింది. పుట్టిన వెంటనే ఆ గొర్రెపిల్ల మృతి చెందగా గ్రామస్తులు ఆ గొర్రెపిల్ల ను చూసి ఇలాంటి వింతను గతంలో ఎప్పుడు చూడలేదని తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. కాగా వింత గొర్రె పిల్లకు జన్మనించిన తల్లి గొర్రె ఆరోగ్యంగా ఉందని గొర్రెల కాపరి వెంకటేశ్వర్లు తెలిపారు.

10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర -లింగసముద్రం : విద్యార్థులు అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు హాజరై విజయం సాధించాలని మండల విద్యాశాఖ అధికారి టీ రవికుమార్ అన్నారు. మండల కేంద్రం మైన లింగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి టీ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అధైర్య పడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరై విజయం సాధించాలని ఆకాంక్షించారు ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు హాజరుకావాలని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సూర్యప్రకాశ్రావు, మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఉమామహేశ్వరరావు, మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ అప్తార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలకొండ మాల్యాద్రి నరసింహస్వామిని దర్శించుకున్న ఇంటూరి

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండ లం లో ప్రసిద్ధి పొందిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనర సింహ స్వామిని కందుకూరు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు శనివారం దర్శించు కొని పూజలు నిర్వహించారు. ఆయన తో పాటు నియోజకవర్గ టిడిపి నాయ కులు స్వామి ని దర్శించుకున్నారు.

వైభవంగా శ్రీ తల్పగిరి రంగనాధ స్వామి పేట ఉత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు: శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం, రంగనాయకులపేట, నెల్లూరులో శనివారం ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం అలంకరణలో మంగళ వాయిద్యాలతో శ్రీ స్వామి వారి పేట ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉభయకర్తలు రంగాచారి వెంకటేష్, హేమ ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దేవస్థాన చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, ధర్మకర్తల మండలి సభ్యులు టీ.వి. నరసింహాచార్యులు , గుత్తి రమాదేవి, మిరియాల శివ కామి, దేవస్థాన సిబ్బంది, అర్చకులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు గర్వపడేలా సేవలందిస్తా..
- ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు జిల్లా కోవూరు జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల, ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ , కళా శాలలతో పాటుగా లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో.. కోవూ రు ఎమ్మెల్యే నల్లప రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని ఉపాధ్యాయులకు పరిచయం చేశారు. రెడ్ క్రాస్ చైర్మన్‌గా చంద్రశేఖరెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి ఏ పదవిలో ఉన్న ఆపదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తారని చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ గా నావల్ల ఉపాధ్యాయులకు ఎంతో కొంత మంచి జరుగుతుందని భావించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్నానని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మ్యానిఫెస్టో రూపొందించి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నానని ఇప్పటికి తనదృష్టికి వచ్చినకొన్ని సమస్యలను పరిష్కరించానని తెలిపారు. ఎమ్మెల్సీగా ఆరు సంవత్సరాల పాటు మీకు అండగా సేవాలందిస్తానని. ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్‌రెడ్డికి అండగా ఉండి గెలిపించుకుంటామని తెలిపారు.

నెల్లూరు ఎస్ఇబి అసిస్టెంట్ కమిషనర్‌గా శ్రీనివాసాచారి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా ఎస్ఇబి అసిస్టెంట్ కమిషనర్ కె. శ్రీనివాసాచారి నియామకం తర్వాత ఎస్పీ విజయ రావు ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్ఇబి అధికారి శ్రీనివాసా చారి నెల్లూరు జిల్లా ఎస్ఇబి అడిషనల్ ఎస్పీ గా ఎస్పీ పనిచేస్తున్న శ్రీలక్ష్మి బదిలీ పై వెళ్లారు. నెల్లూరు జిల్లాకు నూతనంగా డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ (డిఎస్ఇవో)గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసా చారి ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా ఎస్‌పి విజయరావుని కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు హాజరై విజయం సాధించాలి
- జిల్లా అదనపు అధికారి

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: 10వతరగతి విద్యార్థులు, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు అధైర్య పడకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షకు హాజరై విజయం సాధించాలని జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి చూచించారు. శనివారం మండలంలోని కస్తూరీ బాయి గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థు లు రేపటి భావిభాతర పౌరులుగా, సమాజ నిర్దే శ కులుగా తయారు కావాలంటే నేడు మీరు పెట్టుకున్న లక్ష్యమే మీ గమ్యస్థానాలకు చేరుస్తుందని అన్నారు ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం తోటి లక్ష్య సాధన కోసం ప్రయత్నం చేసుకున్నప్పుడే మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశయం నెరవేరుతుందని, ఆ దిశగా ప్రతివిద్యార్థి ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గోవర్ధిని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిజజీవితంలో రాణించాలంటే మార్కులు, గ్రేడ్ లు ప్రామాణికం కాదని, రాణించడానికి కావాల్సిన మనస్తత్వాన్ని, వ్యక్తి త్వాన్ని అలవర్చుకొని సున్నితమైన భావాలను విడనాడాలని ప్రతి విద్యార్థి పాఠ్య పుస్తకాలతో పాటు సమాజం గురించి సమాజంలో జరిగే సంఘటనల గురించి, పేదరికం గురించి చివరగా మీ తల్లిదండ్రుల గురించి చదవాలని తల్లి దండ్రులు పడే కష్టాలను గురించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు హాజరుకావాలని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-మర్రిపాడు: మండల పరిధిలోని డీసీపల్లి సమీపంలో ఎస్ ఐ విశ్వనాధ్ రెడ్డి వాహనాలను తనఖీ చేసి సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ముఖ్యం గా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన పత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలని, కారులో ప్రయాణించే వాళ్ళు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఎస్ పి విజయారావు ఆదేశాల తో ఈ తనఖీలు చేపడుతామని వెల్లడించారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని ఎవరు అలా డ్రైవ్ చేయవద్దని మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని వారి తల్లిదండ్రులను కోరారు.

కాకాణి సమక్షంలో పలు ఒప్పందాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విశాఖపట్నంలో నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్- 2023, 2వ రోజున మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో పలువురు పారిశ్రామిక వేత్తలు వ్యవసాయ అను బంధ రంగాలతో పాటు, ప్రకృతి వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకై రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చు కున్నారు. వ్యవసాయ రంగానికి సంబంధిం చి వివిధ విభాగాలలో సుమారు 55 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని ఎంపిక చేసుకొని ముందుకు రావడం పట్ల మంత్రి కాకాణి హర్షం వ్యక్తం చేస్తూ, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలా అండగా నిలిచి, సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల నమ్మకంతో, విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు మంత్రి కాకాణి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీడీపీ సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదేశా ల మేరకు సిటీ నియోజకవర్గంలో క్లస్టర్ పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్ ముప్పాళ్ల విజేత రెడ్డి గారతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్ ని గెలిపించాలని కోరారు. మూడో డివిజన్ పరిధిలో మైపాడు గేట్ కాలవ కట్ట ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు ఎమ్మెల్సీ ఓటర్లను కలిశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సంఘం శెట్టి శ్రీలక్ష్మి కాకర్ల గోవర్ధన్ బూత్ కన్వీనర్లు అచ్చ కాయల శోభ రామ తులసి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి తూర్పు రాయలసీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాపూరు మండలం లోని పెను బర్తి గ్రామంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు ఎస్‌డి ఖాజా మోహద్దిన్ గ్రామ టిడిపి అధ్యక్షులు పి.పెంచలస్వామి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖా జా మోహద్దిన్ మాట్లాడుతూ వెంకటగిరి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే ఇన్‌చార్జి కురు గొండ్లరా మకృష్ణ ఆదేశాలతో శనివారం పెనుబర్తి గ్రామంలో 51,52, 53వ బూత్‌లో కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. గ్రామంలో పట్టభద్రులైన అర్హులందరిని కలిశారు. టిడిపి కార్యాలయం నుండి పంపించిన లింక్ ద్వారా టెలిగ్రామ్ లైవ్ ఫొటోస్ అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రత్నంయాదవ్ ఐటిడిపి మండల కో ఆర్డినేటర్ టి.సాయి, నాయకులు ,పెంచలయ్య, నారాయణ, సురేష్, రామయ్య, మలి కార్జున, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర -లింగసముద్రం : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు ఆదేశాలతో లింగసముద్రం మండల పరిధిలోని రాళ్లపాడు, కొత్తపేట, చీమలపెంట, పెంట్రాల, మొగిలిచర్ల, ఆర్.ఆర్.పాలెం గ్రామాల్లో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వేముల గోపాలరావు, క్లస్టర్ ఇంచార్జ్ బొలినేని నాగేశ్వర రావు, యూనిట్ ఇన్చార్జి గొల్లపల్లి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ నాయబ్ రసూల్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లినేని రమణయ్య, కిలారి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు కిలారి కొండయ్య, అడపా రంగయ్య,నీలం బ్రహ్మారెడ్డి, పూరిమిట్ల మాల్యాద్రి, అంగులూరి చిన్న కొండయ్య, గంగాడి నరసింహం, తాళ్లూరి ముసలయ్య, నాగేశ్వరరావు, అత్తంటి వెంకటేశ్వర్లు, పల్లపోతు వెంగళరావు, ముల్లపాటి మహేష్, మస్తాన్, రంగయ్య, మాల్యాద్రి, దార్ల మధు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ::తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఉమ్మడి ప్రకాశం,నెల్లూరు చిత్తూరు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ గెలుపు కోసం, స్థానిక 48వ డివిజన్ లో డివిజన్ నాయకు లు, కార్యకర్తలు శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్ర మంలో కరపత్రాలను పంపిణీ చేశారు. భాజన బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కోటమిట్ట, కుక్కల గుంట, విజ్ఞేశ్వరపురం మీదుగా ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్ ను గెలిపించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేయడంలో ముందుంటారని తెలిపారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీకాంత్ కు మొదటి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు పోలినేని నాగేశ్వరరావు, దామర్ల రామ్ గాంధీ, సురేష్ పాల్గొన్నారు.

బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు: బీజేపీ తూర్పు రాయ ల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి మొదటి ప్రాధా న్యత (1) ఓటు ను వెయ్యాలని బిజెపి మండ ల అధ్యక్షులు దూడల పెంచలయ్య, మండల ప్రధాన కార్యదర్శి తిక్కమ నేని వెంకట రత్నం మండల యువ మోర్చ అధ్యక్షు లు ప్రతాప్ రెడ్డి, నాయకులతో కలిసి రాపూరులోని వ్యాపారస్థుల, కంప్యూటర్ సెంటర్ లోని పట్టభద్రు లతో కలిసి బిజెపి పట్టభద్రుల ఎం ఎల్‌సి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేశారు.

కన్నుల పండుగగా శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీబిలకూట క్షేత్రప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల రెండవ తేదీ నుండి కన్నుల పండుగగా జరుగుతున్నాయి. గత రెండు సంవత్సరాలు పంటలు సక్రమంగా పండక పోవడం, కరోనా వంటి కారణాలతో ఉత్సవాలు సక్రమంగా నిర్వహించలేక పోయారు. ఈ సంవత్సరం కూడా కొన్ని విభేదాల కారణంగా కొందరు నాయకులు దూరం కావడంతో ఉత్సవాల నిర్వహణలో ప్రజలకు కొంత సందిగ్ధత నెలకొంది . నియోజక వర్గంలోని ప్రజల అనుమానాలకు తెరదించి శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి స్వయంగా ఉత్సవాల నిర్వహణకు నడుం బిగించి స్థానిక నాయకులు, దాతల సహకారంతో ఎవరు ఉన్నా లేకున్నా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతిరోజు కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తూ ఉత్సవాల నిర్వహణలో గ్రామస్తులకు పెద్దపీటవేసి అధికారుల సారధ్యంలో వినూత్నంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా భక్తుల మనో భావాలకు అనుగుణంగా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహి స్తున్నారు. శుక్రవారం రాత్రి జరిగిన ధ్వజారోహణం కొడి ముద్దల కార్యక్ర మానికి భక్తులు విశేషంగా హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీక రించారు .కార్యక్రమంలో భాగంగా శనివారం పూలంగిసేవ, హను మంతసేవ గ్రామోత్సవాలను పాలక మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి విశేషంగా భక్తులు హాజరవుతున్నారు.

ఉపాధ్యాయుడికి సేవ చేయడం కంటే.. మరో అదృష్టం లేదని భావిస్తా...
- ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా లోని పలు ప్రభుత్వ, పాఠ శాలలతో పాటుగా నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థల జి యం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.రెడ్ క్రాస్ ద్వారా కరోనా సమయంలో చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి చేసిన సేవలకు గాను నెల్లూరు రెడ్ క్రాస్ కు దేశవ్యాప్త గుర్తింపు లభించిందన్నారు.సేవాభావం కలిగిన మానవతావాది చంద్రశేఖర్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తానని చెప్పారు. ఆదిశగా ఇప్పటికే తన దృష్టికి వచ్చిన కొన్నింటిని ప్రభుత్వంతో మాట్లాడి పరిష్క రించా లన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలా లు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

9న కవి సమ్మేళనం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సృజన, సాహిత్య, సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు ఆ వేదిక అధ్యక్షులు దగ్గుపాటి రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యం లో కవి సమ్మేళనం, సినీ గీతాలపనులు, వివిధ రంగాలలో ప్రతిభ చాటిన మహిళలకు సత్కా రాలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన కళాకారులు 7893847709 నంబర్ ను సంప్రదించాలని కోరారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క కళాకారునికి బహుమతి వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళా కారులు, సాహితీ ప్రియులు, పుర ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జాతీయ స్థాయి పోటీలకు మానస ఎంపిక

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పిన్ని మానస జాతీయ స్థాయి అండర్ 14 స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసరావు తెలిపారు . పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మానస గత నెల 27వ తేదీ నుండి మార్చి 1 వ తేదీ వరకు చిత్తూరు జిల్లా నగరి లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ప్రకాశం జిల్లా బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహించి జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించడంలో ప్రతిభ కనబరిచి ఆంధ్ర జట్టుకు ఎంపికై జాతీయ స్థాయి పోటీ లకు అర్హత సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో మానస ను, విద్యార్థిని తండ్రి పిన్ని వెంకటేశ్వర్లును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సన్మానించి 2022-23 సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న 15 మంది విద్యార్థులను అభినందించారు.

ఎన్నికల ఫలితాలే ప్రజాదరణకు నిదర్శనం కావాలి
- మాజీ మంత్రి ఆలపాటి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాబోవు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ప్రజాదరణకు నిదర్శనం కావాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గం పరిధిలోని 1 వ డివిజన్ నారాయణరెడ్డి పేటలో కుదుముల చిరంజీవి ఆధ్వర్యంలో, 18 వ డివిజన్లో నెల్లూరు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. అర్థం కాలా ఇంటికి వెళ్లి టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక దాచుకోవటం దోచుకోవటం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. టీడీపీ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వర రావు మాట్లాడుతూ నకిలీ మద్యం కేసులో ముద్దాయిగా ఉన్న వైసిపి అభ్యర్థి పేరునాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి ఓటు వేస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జానా గిరి, కోవూరు మధు, ధనుంజయ, జానకి రామయ్య, ఆలూరు వెంకటేశ్వర్లు చౌదరి పాల్గొన్నారు.

కడనూతలలో ఎమ్మెల్యే పరామర్శలు

విశాలాంధ్ర- బిట్రగుంట: అనారోగ్యానికి గురిఅయి ఇటీవల మెదడుకు సంబంధిం చిన శస్త్ర చికిత్స చేయించుకున్న కడనూతలకు చెందిన వెంకట య్యను శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. భోజన మెనూ పరిశీలించిన ఆయన తరగతి గదులను కలియ తిరిగి పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయ న వెంట స్థానిక నాయకులు మల్లికార్జున్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: నాడు నేడు లో భాగం గా మండలం లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి ఆదేశించారు. ఈ సందర్భంగా నాడు-నేడులో జరుగుతున్న పనులను సందర్శించి పురోగతిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం పని పురోగతిని ప్రత్యక్షంగా తనిఖీ చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, స్కూల్ కమిటీ చైర్మన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో పనిని పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖ అధికారి రవికుమార్, ప్రధానోపాధ్యాయులు కమల్ కుమార్, పాఠశాల చైర్మన్ గుత్తా గోపి,ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంచర్లను గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండలం లోని క్రిష్టారెడ్డి పాలెం పంచాయితీలోని క్రిష్టారెడ్డి పాలెం, చంద్ర రెడ్డి పాలెం, నరసారెడ్డి పాలెం. కుదుములదిన్నెపాడు గ్రామాలలో మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావు ఆదేశాల మేరకు శనివారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్టారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు కల్లూరు చంద్రమౌళి, చీమల తాతయ్య లు గ్రామాలలో ని పాఠశాల ఉద్యోగులను ఇంటింటి కి తిరిగి ఓటర్లను కలిశారు. ఈ కార్యక్రమం లో మండల మాజీ కన్వీనర్ చాగంటి జయరామిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ యూనిట్ ఇంచార్జ్ లు తోకల కొండారెడ్డి, బొగ్గవరపు వేణు, రావులకొల్లు సర్పంచ్ పూసల వెంగప నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా లైన్ మెన్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యుత్ భవన్ లోని స్కాడా బిల్డింగ్ లో లైన్ మెన్ దినోత్సవ వేడుకలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఏ. సోమశేఖర్ రెడ్డి స్కాడా బిల్డింగ్ లో లైన్ మెన్ దినోత్సవాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ డివిజన్ సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యుత్ సంస్థ కు ఓఅండ్ఎమ్(ఆపరేషన్ అండ్ మెయింటనెన్సు) సిబ్బంది పిల్లర్ లాంటి వాళ్లు కొనియాడారు. ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు మార్చి 4 వ తేదీని లైన్ మెన్ దినోత్సవంగా పరిగణిస్తామని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగం చాలా జాగ్రత్తగా చేయాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. ఒక బ్రేక్ డౌన్ వచ్చిందని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. తాను ఎప్పుడు ఉద్యోగి అంకిత భావంతో పనిచేస్తే వారి కుటుంబ వ్యవస్థ కూడ చక్కగా ఉంటుందని నమ్ముతానన్నారు. మనం విధి నిర్వహణ లో అంకిత భావంతో పనిచేయమో అప్పుడు మన కుటుంబ వ్యవస్థ కూడ బాగుండదని తెలిపారు. అందరి కుటుంబాలలో వెలుగులు నిలిపేది మీరే అని తెలిపారు.విద్యుత్ సిబ్బంది ఫ్రంట్ లైన్ వారియర్స్ అని తెలిపారు. లైన్ మెన్ దివాస్ ను ఇంత చక్కగా ఏర్పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తరువాత ఎగ్జిక్యూటివ్ డబ్ల్యు 4 ఇంజనీర్ సోమశేఖర రెడ్డి మాట్లాడుతూ ఈ లైన్ మెన్ దివాస్ కార్యక్రమం నిర్వహించడం చాలా అదృష్టం గా భావిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది ఫీల్డ్ లో పనిచేస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వినియోగ దారులతో మంచి సంబంధాలు కలిగివుండాలని తెలిపారు. కంపెనీ ఆర్థిక పరిస్థితి మీ చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ డివిజన్ లోని 11 సెక్షన్‌లలో ఒక్కొక్క సెక్షన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఒకరికి ఉత్తమ సేవా పురస్కారం అందించారు. వీరిలో ఏ. కె.నగర్ సెక్షన్ నుండి బి.జగదీష్, బి.వి.నగర్ సెక్షన్ నుండి ఐ. వి.రెడ్డి, ఐ. ఈ. సెక్షన్ నుండి పెంచల కిరణ్ ,టౌన్ హాల్ సెక్షన్ నుండి ఎన్ హరి , ఈస్ట్-1 సెక్షన్ నుంచి ఎం సునీల్ కుమార్, ఈస్ట్-2 సెక్షన్ నుంచి వి.వి. సుబ్బారావు , స్టోన్ హౌస్ పేట సెక్షన్ నుంచి షేక్ లతీఫ్, హరినాధపురం సెక్షన్ నుంచి ఏడుకొండలు , వెస్ట్-1సెక్షన్ నుండి డి నాగరాజు ,వెస్ట్ -2 సెక్షన్ నుంచి ఎస్ శ్రీనివాసులు, వెస్ట్-3 సెక్షన్ నుంచి షేక్. మస్తాన్ లకు ఉత్తమ సేవా పుష్కరాలు అందించారు. తరువాత ఎస్.ఈ. చేత కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధుసూదన్ రెడ్డి , కిరణ్, డివిజన్లోని అసిస్టెంట్ ఇంజనీర్స్ ,సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డివల్ల ప్రాణ హాని: మాతంగి కృష్ణ



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కనుసన్నల్లో ఎన్నో దారుణాలు జరిగాయి. ఆయన వల్ల తనకు ప్రాణ హాని వుందని మాతంగి కృష్ణ అన్నారు. తనను చంపాబోయిన శ్రీధర్ రెడ్డి ఏ తప్పు చేయని వారిలా ప్రజల్లో తిరుగుతున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతిలో హత్యా యత్నానికి గురైన మాతంగి కృష్ణ, అల్లాబక్షు ఎమ్మెల్యే చేతిలో అక్రమ కేసు బనాయింపబడ్డ రాజానాయుడు పెంచల్ నాయుడు జలదంకి సుధాకర్ సాబీర్ ఖాన్ వడ్లమూడి రమేష్ చౌదరి శనివారం నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీను కలిశారు. ఈ సందర్భంగా సాబీర్ ఖాన్ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం లో నాలుగు నెలల క్రితం ఇద్దరు టీడీపీ నేతల పై జరిగిన హత్యాయత్నం విషయం, ఐదు గురు టీడీపీ నేతలపై మోపి న దొంగ కేసు విషయం పై ఎస్పీ ని కలిశారు. వాస్తవాలను పరిగణంలోకి తీసుకొని, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కనుసన్నల్లో జరిగిన దారుణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిందితులను శిక్షించాలని దొంగ కేసుల నుంచి విముక్తి కలిగించాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. 7.45 గంటల నుండి 9 గంటల మధ్యలో దాడి జరిగినట్లు ఎఫ్ఐఆర్లో నమోదు చేసి ఉన్నారని కానీ హరి కుమార్ అనే వ్యక్తి 7.10 గంటల లకే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వీటిని పరిశీలించి ఎస్పీ నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు ఎస్పీ సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేస్తామని చెప్పారన్నారు. ఈ సందర్భంగా మాతంగి కృష్ణా మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తన అనుచరులు తనపై దాడి చేసిన విషయం అందరికీ తెలిసిందేనని అందులో 11 మందిని నిందితులుగా ఎఫ్ఐఆర్లో చేర్చారని, అందులో ఐదుగురిని అరెస్ట్ చేశారని మిగతా ఆరుగురిని అరెస్ట్ చేయలేదని తెలిపారు. ప్రధాన నిందితులను అరెస్ట్ చేయకుండా వారు మేలు కోసం మంజూరు చేసు కుంటుంటే పోలీసులు చోద్యం చూసున్నారని దానిపై ఎస్పీని ప్రశ్నించామని తెలిపారు. తనను చంపబోయిన కోటంరెడ్డి సోదరులు తాము ఏతప్పు చేయనట్లు ప్రజల్లో తిరుగుతున్నారని రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తన అనుచరులతో మాతంగి కృష్ణను చంపేస్తే కేసు ఉండదు ఏమీ ఉండదు కదా? అని చెబుతున్నారన్నారు. నిన్న మొన్నటి వరకు రూరల్ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడుగా ఉన్న మిద్దె మురళీకృష్ణ యాదవ్ వేరే వారి చేత నువ్వు జాగ్రత్తగా ఉండు కృష్ణ నిన్ను చంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పి పంపారన్నారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తన అనుచరుల వద్ద నుండి తనకు ప్రాణహాని ఉందని, తాను ఆడబిడ్డలు కలిగిన వాడినని తనకు రక్షణ కల్పించాలని లేదా లైసెన్స్ కలిగిన గన్నును ఇవ్వాలని ఎస్పీను కోరారు. మిగిలిన ఆరుగురు నిందితులను కోటంరెడ్డి సోదరులను అరెస్ట్ చేస్తేనే తను ప్రాణాలతో ఉంటానని లేదంటే ఏ క్షణంలోనైనా వారు తనను చంపేయొచ్చన్నారు. తనను చంపడానికి ప్లాన్ చేసిన ఆడియోలు వీడియోలు తన దగ్గర ఉన్నాయని వాటిని పరిగణనలోకి తీసుకొని వారిని అరెస్ట్ చేయాలని తెలిపారు.